కేసీఆర్ ఆదేశాలతో పార్లమెంట్‌లో.. సమస్యలపై పోరాటం




keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

సోమవారం 18, సెప్టెంబర్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## హైదరాబాద్‌లో ఆరు గ్యారెంటీ స్కీంలు ప్రకటించిన సోనియా..

# అవి.. ఇవే..

### కర్ణాటకలో అవలంభించిన ఎన్నికల వ్యూహాలనే తెలంగాణలోనూ అమలు చేసేందుకు పక్కా స్కెచ్‌తో ముందుకు సాగుతోంది

వనం నాగయ్య, కెరటం న్యూస్

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చాలాకాలం తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్ నింపినట్టయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు వెళుతుంది. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో విజయకేతనం ఎగరవేసిన ఊపులో తెలంగాణను క్లీన్ స్వీప్ చేయాలని చూస్తోంది. కర్ణాటకలో అవలంభించిన ఎన్నికల వ్యూహాలనే తెలంగాణలోనూ అమలు చేసేందుకు పక్కా స్కెచ్‌తో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఎన్నికల 6 గ్యారంటీ స్కీమ్‌లను ప్రకటించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ప్రజాభివృద్ధి కోసమే తెలంగాణను ఏర్పాటు చేశామని, కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు అండగా నిలబడాలని కోరారు.



### ఆరు గ్యారంటీ స్కీమ్‌లు ఇవే..

**మహాలక్ష్మి స్కీమ్ :** మహిళలకు ప్రతి నెలా రూ. 2,000 సాయం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్.

**రైతుభరోసా :** రైతులు, కౌలురైతులకు ఏటా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం. వరి పంటకు ప్రతి క్వింటాల్‌కు రూ. 500 బోనస్.

**గృహజ్యోతి :** ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు.

**ఇందిరమ్మ ఇండ్లు :** ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం. ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం కేటాయింపు.

**యువ వికాసం :** విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు. ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్.

**చేయూత :** నెలకు రూ. 4,000 చొప్పున పింఛను. రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా.




## మంత్రి పువ్వాడ అజయ్ దోపిడీలను ప్రశ్నిస్తే కేసులు

కవితను కాపాడమని మోడీ దగ్గర మోకరిల్లుతున్న కేసీఆర్
సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్




## కథం తొక్కిన ఖమ్మం

### చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా భారీ ర్యాలీ

# జర్నలిస్టుపై దాడి సరైంది కాదు

### దాడికి నిరసనగా టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండన

ఖమ్మం, సెప్టెంబర్ 17: కెరటం న్యూస్

ప్రశ్నించే కలం గొంతుకులపై రాజకీయ పార్టీ నేతలు జులుం ప్రదర్శించడం, ఆపై భౌతికదాడికి దిగడం సరైంది కాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజేఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యల్లమందల జగదీష్, అశోక్, బిగ్ టీవీ జిల్లా ప్రతినిధి భాస్కర్ తదితరులు ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మణుగూరులో ఆదివారం ధర్నా నిర్వహిస్తుండగా బిఆర్ఎస్ పార్టీ 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందా? అని స్థానిక బిగ్ టీవీ రిపోర్టర్ ప్రశ్నించినందుకు అక్కడే ఉన్న టిఆర్ఎస్ నాయకుడు రిపోర్టర్ పై దాడి చేయడం జరిగిందని, ఇది సరైన పద్ధతి కాదని అక్కడే ఉన్న జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించడంతో టిఆర్ఎస్ నాయకుడు క్షమాపణ చెప్పటం జరిగిందని తెలిపారు. సదరు బిఆర్ఎస్ నాయకుడు వ్యవహరించిన తీరును ప్రతి ఒక్కరు ఖండించాలని, ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృత్తం కాకుండా చూడాలని, జరిగిన తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.



## దళిత బంధు కారు ప్రారంభించిన మంకెన రమేష్

చింతకాని, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన గుత్తికొండ కృష్ణయ్య చెందిన దళిత బంధు ద్వారా మంజూరైన షిఫ్ట్ డిజైర్ కారును జిల్లా బిఆర్ఎస్ నాయకులు జిల్లా రైతు బంధు సభ్యులు మంకెన రమేష్ చేతుల విదంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంకెన రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో దళితుల్లో ఇచ్చే దళిత బంధు కార్యక్రమం చాలా విశిష్టమైనదని వారు అన్నారు. మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం మన మీద ఉందని వారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కిలారు సూర్య ప్రకాష్ రావు, కనకపూడి వెంకటి, కొల్లి గోపాలరావు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి



### డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు 99వ నెల వైద్య శిబిరం విజయవంతం

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడోవ ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహించే వైద్య శిబిరాన్ని 99వ నెల విజయవంతం నిర్వహించారు. ఆదివారం వైద్య శిబిరంలో డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జట్ల రంగారావు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ వాతావరణ మార్పులు వలన సీజనల్ వ్యాధులు , వైరల్ ఇన్ఫెక్షన్, డెంగీ, టైఫాయిడ్, మలేరియా తదితర విష జ్వరాలు పెరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే కుటుంబాల ఆర్థిక పరిస్థితుల పైన ప్రభావం చూపుతుందని అన్నారు. షుగర్, బిపి మందులను దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరోలకు సంబంధించిన పరీక్షలు నిర్ణిత కాలవ్యవధిలో చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, మాదినేని రజినీ, మల్లెంపాటి ప్రసాదరావు, అనుమోలు రామారావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి, కంభంపాటి సత్యనారాయణ, తాటి కృష్ణకుమారి, మాదినేని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మెడికల్ విద్యార్థి వేదాంత్ కు ఆర్థిక సహాయం

వైరా, కెరటం న్యూస్



వైరా పట్టణ వాస్తవ్యులు వేమూరి సత్యనారాయణ, స్వరూపరాణి దంపతుల కుమారులు వేమూరి సుదీర్ (యుఎస్ఎ) సౌజన్యంతో నిరుపేద మెడికల్ విద్యార్థి పణితి వేదాంత్ కు 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి(ఎజి) చేందిన నిరుపేద కుటుంబం పణితి వెంకటేశ్వర్లు, రాజేశ్వరి దంపతుల కుమారుడు పణీతి వేధాంత్ నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. వేదాంత్ వైద్య విద్యను ప్రోత్సహించడానికి వేమూరి సత్యనారాయణ, స్వరూపరాణి దంపతులు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూత అందిస్తున్న వేమూరి సత్యనారాయణ, స్వరూపరాణి దంపతులకు పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు కొంగర సుధాకర్, మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు గుడిమెట్ల వెంకట రోహన్, పణితి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర

## కమ్యూనిస్టులదే- సిపిఎం

ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్

భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో,రామన్నపేట, కామంచికల్లు గ్రామాల్లో ఆదివారం పెద్దతండా,కామంచి కల్లు జోన్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ,నిరంకుశ పాలన సాగిస్తున్న నిజాం నవాబును గద్దె దించిన చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు. బిజెపి మత ప్రాతిపదికన రాజకీయం చేసేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని విమర్శించారు. బీజేపీ పార్టీ సాయుధ పోరాట చరిత్రను హిందూ,ముస్లిం గొడవగా చిత్రీకరించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు. సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని తెలిపారు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. ఎటువంటి త్యాగం చేయకుండానే బీజేపీ ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు. మతోన్మాదాన్ని అడ్డుకోవడమే కమ్యూనిస్టుల లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కామంచి కల్లు జోన్ కన్వీనర్ పొన్నెకంటి సంగయ్య,పెద్దతండా జోన్ కన్వీనర్ నందిగామ కృష్ణ,సీపీఎం నాయకులు వై. ప్రసాద్ రావు,మోరబోయిన పుల్లయ్య,నాగరాజు, తాటికొండ శ్రీనివాసరావు, కూచపూడి మధు,పడిగల నాగేశ్వరరావు, పడిగల వీరయ్య,కూచిపూడి గోపయ్య,చావా బాబు, అనంతనేని వీరయ్య, చెరుకూరి వెంకట నరసయ్య,చెరుకూరి మురళి,గండు లక్ష్మీనారాయణ, నువ్వుల కృష్ణయ్య, భూక్య కృష్ణ,భూక్య కోటేష్, ఆంటోనీ, వెంకన్న, బాలరాజు, నాగేశ్వరరావు,శ్రీనివాస్,షణ్ముఖ చారి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలి : ఆదూరి



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో ఆదూరి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ సమావేశంలో ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అధినేత పేదల పాలిటి పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాలు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయిఅని, ఇలాంటి మహా నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం మన అదృష్టం, కాబట్టి ప్రతి ఒక్కళ్ళు కారు గుర్తుకు ఓటేయాలని,మాజీ ఎమ్మెల్యే %దీ=ూ% పార్టీ అభ్యర్థి శ్రీ బానోత్ మదన్ లాల్ గారిపై నమ్మకం ఉంచి, ఆయనకు టిఆర్ఎస్ టికెట్ ఇవ్వటం చాలా సంతోషం, కేసీఆర్ గారి నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలని కారు గుర్తుకి ఓటు వేయాలని ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పత్తిపాటి పుల్లయ్య, అదూరి ఇసాక్, షఫీ, జావేద్, దావులూరి వెంకటేశ్వర్లు,ఎల్లంపల్లి రవి, అదూరి కిరణ్, పోలూరి దుర్గ,నాగరత్నం,మర్తమ్మ, %ఎం% శాహేదా,ఎక్కిరాల మరియమ్మ,శిరీష,శ్రీలత, నిరిష,పద్మ పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ అజయ్

# దోపిడీలను ప్రశ్నిస్తే కేసులు





## కవితను కాపాడమని మోడీ దగ్గర మోకరిల్లుతున్న కేసీఆర్

పాలేరు ప్రతినిధి, కెరటం న్యూస్

ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే మంత్రి పువ్వాడ అజయ్ జిల్లాలో అక్రమ మైనింగ్, గ్రానైట్,ఇసుక,మట్టి తవ్వకాలు జరుపుతూ వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పువ్వాడ అజయ్ దోపిడీ,అక్రమాలను ప్రశ్నించే వారిని కేసులు పెడుతూ, జైలుకు పంపుతున్నారని విమర్శించారు.తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అక్రమంగా దోచిన సొమ్ముతో ఢిల్లీ మద్యం వ్యాపారంలో పెట్టుబడులుగా మార్చారని ఆరోపించారు.లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవితను కాపాడడం కోసమే కేసీఆర్ మోడీ దగ్గర మోకరిల్లుతున్నారని అన్నారు.

75 ఏళ్లుగా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్,బీజేపి, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. బీఆర్ఎస్ పార్టీలో 4 శాతం ఉన్న రెడ్లకు 43 అసెంబ్లీ సీట్లు కేటాయించి, ఒక్క శాతం కూడా లేని వెలమలకు 16 అసెంబ్లీ సీట్లు కేటాయించడాన్ని ఆయన తప్పుబట్టారు.రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ బీసీలకు 60 నుంచి 70 సీట్లు కేటాయిస్తుందని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు ఏం ఒరగపెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏం సాధించిందని సభ నిర్వహిస్తుందో ప్రజలకు తెలపాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పేదరికాన్ని నిర్మూలించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఎకరానికి రూ.100 కోట్లకు అమ్ముతుందని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభ సభకు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించి కేసీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు.పోడు భూములకు పట్టాలివ్వమని అడిగితే ఆదివాసీ రైతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ దేనని విమర్శించారు.

పాలేరు జలాశయం ద్వారా నియోజవర్గంలోని సాగు భూములకు నీరందడంలేదన్నారు. జలాశయం ఆయకట్టు కింద ఉన్న వేల ఎకరాలు బీడు భూములుగా మారాయన్నారు.ఎస్సారెస్పీ కాల్వలు పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే 30 శాతం కమిషన్ తీసుకుని అనర్హులకు దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు పక్కా భవనాలు నిర్మించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

సెప్టెంబర్ 17 ను తమ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ పునర్విముక్తి దినంగా జరుపుతున్నట్లు ప్రకటించారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేరలేదన్న ఆయన వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ను గద్దెదింపితేనే పేదలకు నిజమైన విముక్తి లభిస్తుందన్నారు. అంతకుముందు ఖమ్మం బైపాస్ లోని నాయకన్ గూడెం టోల్ ప్లాజా నుంచి మొదలైన బైక్ ర్యాలీ సుమారు 10 కిలోమీటర్ల పొడవునా కూసుమంచి వరకు సాగింది.ర్యాలీకి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.సభకు పార్టీ ఇంచార్జ్ అల్లిక వెంటేశ్వర్ రావు యాదవ్ అధ్యక్షతగా వహించగా పార్టీ రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్,రాష్ట్ర కో ఆర్డినేటర్ గొల్ల సతీష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, అధికార ప్రతినిధి డా. సాంబశివ గౌడ్,జిల్లా అధ్యక్షులు బుర్రా ఉపేందర్ సాహూ జిల్లా ఇంఛార్జులు పుల్లయ్య,పి.సి.వీరాస్వామి,,జిల్లా కార్యదర్శి బి.ఉపేందర్,జిల్లా మహిళా కన్వీనర్లు మంజుల,రజినీ,జిల్లా నాయకులు నాగేశ్వర్ రావు,నాగరాజు,శ్రీకాంత్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

# కథం తొక్కిన ఖమ్మం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా భారీ ర్యాలీ**

**పోటెత్తిన చంద్రబాబు మద్దతు దారులు**

**సంఘీ బావ ర్యాలీలో వేలాది గా తరలి వచ్చిన మహిళలు**

**ఖమ్మం చరిత్రలో పార్టీల కతీతంగా స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం ప్రజానీకం**

**విజనరీ లీడర్ చంద్రబాబుకు జై కొట్టిన ఖమ్మం**







## ప్రశాంతంగా గణపతి నవరాత్రులు కలుపుకోవాలి

**ప్రతి గణపతి మండపం వద్ద రాత్రి పూట నిర్వాహకులు ఉండాలి**

**ఎస్ ఐ మేడ ప్రసాద్**

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

గణపతి నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వైరా ఎస్సై మేడ ప్రసాద్ ఆదివారం వైరా పోలీస్ స్టేషన్ నందు గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసిన నిర్వహణ కమిటీలతో ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గణపతి నవరాత్రులు జరిగే అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ,అదేవిధంగా ప్రతి గణేష్ మండపం వద్ద రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తులు అనుమానస్పదంగా మండపాల వద్ద కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇయాలన్నారు, అదేవిధంగా వినాయక విగ్రహం ఏర్పాటు వద్ద విద్యుత్ అనుమతులు తో పాటు అన్ని అనుమతులు సక్రమంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు గణపతి విగ్రహాల కమిటీ నిర్వాకులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మధిర, కెరటం న్యూస్



ఆదివారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న రాయపట్నం బైపాస్ రోడ్ లో అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న గోళ్ళ నారాయణ అనే వ్యక్తి మృతిచెందగా నేడు అతనికి మధిర ప్రభుత్వ శవాగారంలో వైద్య పరీక్షల అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృదుస్వభావి ఎవరితో ఎక్కువగా మాట్లాడని నారాయణ మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నారాయణ కు భార్య ఇద్దరు మగ పిల్లలు ఉండగా స్వస్థలం గుంటూరు జిల్లా రేపల్లె కావటంతో ఆర్థిక పరిస్థితి సహకరించక మృతదేహాన్ని మధిర శివాలయం దగ్గర అంత్యక్రియలు నిర్వహించారు. ఉరి వేసుకొని చనిపోయిన వ్యక్తి దగ్గర ఆ సమయంలో బంధువులు ఎవరు లేకపోవడంతో ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే ల సహకారంతో మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి అనంతరం అంత్యక్రియల నిమిత్తం శివాలయం దగ్గర ఉన్న స్మశాన వాటికకు తమ సొంత వాహనంలో తరలించి నారాయణ కుటుంబ సభ్యులను ఆదుకున్నారు.ఈ సందర్భంగా నారాయణ మృతదేహం వద్ద రాత్రంతా తమ సహాయ సహకారాలు అందించిన మధిర టౌన్ పోలీస్ వారికి మరియు ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి కు నారాయణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేసీఆర్ ఆదేశాలతో పార్లమెంట్‌లో..

# సమస్యలపై పోరాటం

### బీసీ, మహిళా బిల్లుల ఆమోదానికి ఒత్తిడి పెంచుతాం

### ఆల్ పార్టీ మీటింగ్ లో పాల్గొన్న కేశవరావు, నామ నాగేశ్వరరావు

న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్



ఈ నెల 18వ తేదీ నుంచి జరగబోయే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపధ్యంలో ఆదివారం న్యూఢిల్లీలో కేంద్రం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. సమావేశాలు సజావుగా జరిపేందుకు, అన్ని పార్టీల వారి సంపూర్ణ సహకారం కోరుతూ కేంద్ర ప్రభుత్వం ఈ సమావేశం నిర్వహించింది. బీఆర్ఎస్ తరపున పార్టీ పార్లమెంటరీ నేత కే కేశవరావు , లోక్ సభా పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో బీఆర్ఎస్ ఎంపీలు గళం ఎత్తుతారని నామ అన్నారు. ఓబీసీలు, మహిళలకు చట్ట సభల్లో



రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని తెలిపారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ కి లేఖ కూడా రాయడం జరిగిందని అన్నారు. బీసీలు, మహిళా హక్కుల సాధనకు, వారికి సమున్నత స్థానం కల్పించేందుకు బీఆర్ఎస్ తరపున పార్లమెంట్ లో పెద్ద ఎత్తున గళం వినిపిస్తామని స్పష్టం చేశారు. బీసీ, మహిళా రెండు బిల్లులు ఈ ప్రత్యేక సమావేశాల్లోనే ప్రవేశపెట్టి,ఆమోదించేలా పోరాడతామని చెప్పారు. మిగతా అన్ని సమస్యలపైనా కేంద్రాన్ని నిలదీస్తామని నామ అన్నారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ మొట్ట మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపినా ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. రాజకీయాల్లో మహిళా భాగస్వామ్యాన్ని పెంచేందుకు, వారి హక్కులు కాపాడేందుకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని నామ చెప్పారు.



## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాలు పంపిణీ

### పర్యావరణం రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణేష్ విగ్రహాలను పూజించాలి: బిక్కీ కృష్ణ ప్రసాద్

మధిర, కెరటం న్యూస్

వినాయక చవితి సందర్భంగా మధిర పట్టణంలో మధిర సేవాసమితి ఆధ్వర్యంలో మదిర మెయిన్ రోడ్ లోని వినాయకుని దేవాలయం వద్ద వినాయకుని మట్టి విగ్రహాల కార్యక్రమాన్ని మధిర సొసైటీ చైర్మన్ బిక్కీ ప్రసాద్ చే పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా బిక్కి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..... నీటి కాలుష్యం, వాయు కాలుష్యం పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మధిర సేవా సమితిని అభినందించారు. ఈ మట్టి విగ్రహాలకు ఆర్థిక సహాయం మధిర శివాలయం ధర్మకర్త పబ్బతి రమేష్ అందించారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కోమటిడీ శ్రీనివాసరావు, మిరియాల కాశీ విశ్వేశ్వర రావు, ముప్పా రామకృష్ణ, దాచేపల్లి ముత్యాలు, వేముల నవీన్ కుమార్,వంగవీటి రాజశేఖర్, దొడ్డ శ్రీనివాసరావు, వెచ్చ వీరభద్ర రావు, షేక్ సైదా, నంబూరు రాము, చలువాది నరసింహారావు, దోసపాటి వెంకట నాగ సోమేశ్వర రావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, దొడ్డ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ వాసవి క్లబ్ మధిర ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ



మధిర, కెరటం న్యూస్

వినాయక చవితి పర్వదినము పురస్కరించుకుని ఈరోజు యూత్ వాసవి క్లబ్ మధిర ఆధ్వర్యంలో అధ్యక్షుడు శ్రీ చల్లా సత్యనారాయణ మరియు కమిటీ మట్టి వినాయక విగ్రహాలను శాంతి థియేటర్ పక్కన వాసవి హోమ్ నీడ్స్ నందు పంపిణీ చేశారు.. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరికీ ఉన్నది అని గుర్తు చేస్తూ ఈ కార్యక్రమం చేస్తున్నామని అధ్యక్షులు ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జి ఇరుకుల్ల సురేష్ రీజనల్ చైర్మన్ కేతపల్లి సతీష్ జోన్ చైర్మన్ కేతేపల్లి పావని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మిర్యాల వెంకటరమణ గుప్తా మరియు గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు నందిగామ పురుషోత్తం వేముల నవీను , చలువాది కృష్ణ మూర్తి ఆర్టీసీ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల లక్ష్మీనరసింహారావు చెడే రామకోటేశ్వరరావు చెడే కృష్ణ వంగవీటి రాజశేఖర్ పాల్గొన్నారు.

## మడుపల్లి బస్తీ దవాఖానాలో రక్త నిర్ధరణ పరీక్షలు చేపట్టాలి

### అన్నవరపు సత్యనారాయణ డిమాండ్

మధిర, కెరటం న్యూస్



మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో బస్తీ దవాఖానాలో రక్త నిర్ధరణ పరీక్షలు నిర్వహించడం లేదు ప్రజలకు ఉపయోగపడని బస్తీ దవాఖానా ఎందుకు అని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రాథమిక వైద్యం కోసం పెద్దాసుపత్రులకు వెళ్లే అవసరం లేకుండా సమీప కాలనీలలో ఉండేలా ఈ దవాఖానాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బీపీ,షుగర్, జ్వరం వంటి రోగాలకు మందులు ఇవ్వడానికి మాత్రమే ఈ దవాఖానా ఉపయోగపడుతుంది తప్ప,రక్త నిర్ధరణ పరీక్షలు నిర్వహించడం లేదన్నారు. నిత్యం పదుల సంఖ్యలో రోగులు వస్తున్నా మాత్రలు మాత్రమే ఇచ్చి పంపుతున్నారు. రక్త పరీక్షలు కోసం వచ్చి రోగులు నిరాశతో వెనుతిరిగి వెళుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో డెంగ్యూ,మలేరియా వంటి విషపు జ్వరాలు ప్రబలుతున్న అధికార యంత్రాంగం ప్రజల ఆరోగ్యానికి గాలికి వదిలేసారని ఆయన మండిపడ్డారు. ఇటీవలే మడుపల్లిలో డెంగ్యూ జ్వరంతో ఓ బాలిక మృతి చెందటం అత్యంత బాధాకరమని ఇలాంటివి పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందన్నారు. తక్షణమే మడుపల్లి బస్తీ దవాఖానాలో రక్త నిధారణ పరీక్షలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి కార్యక్రమములో పాల్గొన్న మంత్రి పువ్వాడ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా రాష్ట రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పటానికి పూల మాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా కొత్త కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు శ్రీ విరాట్ విశ్వకర్మ గారి పటానికి పూలమాలలు సమర్పించారు... ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈ సృష్టికి పూర్వమే స్వయంభూవుగా వెలసిన రూపమే విశ్వకర్మ రూపం. సకల వేదముల ప్రకారం విశ్వకర్మయే సృష్టికర్త. సృష్టి తొలినాళ్ళ నుంచి సుప్రసిద్ధులైన శిల్పకారులు ఐదు మంది ఉన్నారు. వారు విశ్వకర్మకు జన్మించారు. ఈ ఐదుగురు బ్రాహ్మణులు విశ్వకర్మ నుండి ఐదు శక్తులను గ్రహించి, ప్రతిభను ప్రదర్శించడంలో అమూల్యమైన నైపుణ్యంతో ఈ ప్రపంచాన్ని సృష్టించారు, ప్రపంచ అభివృద్ధికి సహాయం చేసారని కొనియాడారు.

ఈ కార్యక్రమములో మేయర్ పునుకొల్లు నీరజ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, గిడ్డంగుల సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, పగడాల నాగరాజు, ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ షకీనా, మేకల సుగుణారావు, మోడేపల్లి కృష్ణమాచారి, అద్దంకి నాగేశ్వరరావు, సైదాచారి ఇంద్ర చారి,నాగాచారి , కణతాల నర్సింహరావు, బొమ్మ రాజేశ్వర రావు గారు, పద్మా చారి, పెరుగు వెంకట రమణ యాదవ్, బీసీ సంఘాల నాయకులు మరియు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీమతి గుడికందుల జ్యోతి, డివిజన్ ఆఫీసర్లు ఈదయ్య, నర్సయ్య , %ూూ% మాధవి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా కొత్త పార్లమెంట్ భవనం వద్ద జాతీయ పతాకావిష్కరణ

**లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కార్ తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ లోక్ సభ లీడర్ , ఎంపీ నామ నాగేశ్వరరావు**

వనం నాగయ్య, కెరటం న్యూస్

జాతీయ సమైక్యత దినోత్సవం తో పాటు ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా ఆదివారం న్యూఢిల్లీలోని నూతన పార్లమెంట్ భవన్ వద్ద ఆదివారం జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ చరిత్రాత్మక కార్యక్రమంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, గౌరవ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామ నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా , ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ లు స్వయంగా ఎంపీ నామ ను ఆహ్వానించి, కరచాలనం చేసి కొద్ది సేపు మాట్లాడారు.

**తెలంగాణా ప్రజలకు "నామ " శుభాకాంక్షలు**

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా తెలంగాణా ప్రజలకు , ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంపీ నామ



నాగేశ్వరరావు గారు శుభాకాంక్షలు తెలిపారు. 75 ఏళ్ల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారత దేశంలో అంతర్భాగమైందని గుర్తు చేశారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి మారిందన్నారు. ప్రజలందరి గుండెల్లో దేశభక్తి భావన పెల్లుబికేలా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని చెప్పారు. నేటి సందర్భంలో నాటి అమరవీరుల త్యాగాలను మననం చేసుకొని తలచుకోవడం మనందరి కనీస బాధ్యత అన్నారు. వారందరికీ ఘనమైన నివాళులు అర్పించుకుంటున్నామని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత అంటే భౌగోళిక సమైక్యత మాత్రమే కాదని , ప్రజల మధ్య సమైక్యత, విభిన్న సంస్కృతుల మధ్య సమైక్యత అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి అని నామ తెలిపారు. తెలంగాణ తన అస్తిత్వా న్ని కాపాడుకునేందుకు సీఎం కేసీఆర్ పోరాట సంకల్ప బలంతో ప్రత్యేక రాష్ట్రంగా ఉద్భవించిందని పేర్కొన్నారు. నేడు స్వరాష్ట్రం తెలంగాణా అన్ని రంగాల్లో అద్భుత ప్రగతిని సాధించి, దేశానికే గర్వకారణమైందని అన్నారు. వినూత్న పథకాలతో , జాతీయ సమగ్రతా స్ఫూర్తితో కేసీఆర్ సమర్థవంతమైన పాలనతో అభివృద్ధి లో దూసుకుపోతున్నదనినామ అన్నారు. కేసీఆర్ అవిరళ కృషితో "తెలంగాణా ఆచరిస్తుంది... దేశం అనుసరిస్తుంది " అనే స్థాయికి తెలంగాణ చేరుకుందని నామ నాగేశ్వరావు గారు పేర్కొన్నారు.



## మతాల కొట్లాట కాదు దోపిడీ, వెట్టిచాకిరిపై ప్రజలు చేసిన యుద్ధం వీర తెలంగాణ పోరాటం : కోట రమేష్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం మతాల కొట్లాట కాదని, విమోచన పేరుతో బిజెపి తప్పుడు ప్రచారం చేస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రభాకర్ అధ్యక్షుడు జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కోట రమేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచార్య విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటం వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాటమని, అనాడు కమ్యూనిస్టులు నాయకత్వంలో పీడిత ప్రజలను ఐక్యం చేసి , నీ కాళ్ళు మొక్కుతా బంచనన్న బానిసలు చేత బందుకు పట్టించి తిరుగుబాటు చేసిన పోరాటమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. 4000 మంది అమరవీరులు త్యాగాల సాక్షిగా 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర అని ఆయన గుర్తు చేశారు. ఆ మహత్తర పోరాటాన్ని ఈ రోజు బిజెపి తప్పుదారి పట్టిస్తుందని, ముస్లిం రాజును ఓడించిన హిందువుల చరిత్రగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఇది ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఆనాడు ఈ పోరాటంలో బిజెపి ఆర్ఎస్ఎస్ అసలు లేదు అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి ఉంచుకోని నేటి యువత నిరుద్యోగం, అధిక ధరలు, మతోన్మాదం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై ఉద్యమాలలో కి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, నాయకులు చింతల రమేష్, శీలం వీరబాబు, కూరపాటి శ్రీను,గుమ్మ ముత్తారావ్ దిండు మంగపతి, బొద్దు మధు, షేక్ నాగుల్ పాషా,ఉపేందర్ నాయక్ పాల్గొన్నారు.



## తుక్కుగూడ విజయభేరి బహిరంగ సభకు డా మద్ది శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో బయలుదేరిన పాలేరు కాంగ్రెస్ శ్రేణులు

**60 కార్లతో ,10 టాటా ఏసీలో హైదరాబాద్ భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

మహేశ్వరం నియోజకవర్గంలోని, తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు, పార్టీ అధి నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కే సీ వేణు గోపాల్ తదితర నాయకులు హాజరు కాబోవు సభకు టీపీసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఛార్జ్ షీట్ కమిటీ సభ్యులు డా మద్ది శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో 60 కార్లతో, 10 టాటా ఏసీలో నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ, రాబోవు రోజులలో రేవంత్ రెడ్డి గారు, రేణుక చౌదరి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. నీళ్లు , నిధులు, నియామకాలు పేరుతో అధికారులకు వచ్చిన కేసీఆర్ నేడు వాటిని కేవలం తన కుటుంబానికి పరిమితం చేశారన్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఇష్టం వచ్చిన రీతిలో కేసులు పెడుతున్నారని అన్నారు. జిల్లాలో ఈసారి పదికి పది అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సాయుధ పోరాటం ద్వారానే తెలంగాణ భారతదేశంలో విలీనం

**సాయుధ పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగిందాం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి**

**సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిపలికింది ఎర్ర జెండానేనని, నాడు నిజాం రాజుకు వ్యతిరేకంగా, దొరలు, దేశముఖులు, రజాకారుల మూకలను తరిమికొట్టి రాచరిక వ్యవస్థను అంతమొందించి, తెలంగాణను విశాల భారతంలో విలీనం చేసి స్వేచ్ఛాయుత తెలంగాణను నిర్మించింది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ను ఎగరవేశారు ఈ సందర్భంగా జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటి దొరలు, దేశముఖ్లు, రజాకారుల మూకల దోపిడీ, దౌర్జన్యాలకు, దాడులకు ఎదురొడ్డి తమ ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు రక్షణగా నిలిచింది భారత కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర చారిత్రాత్మకమని, భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా రైతాంగ సమస్యలకోసం, రజాకారుల రాజకీయ పాలనను అంత మొందించడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. 1947 సెప్టెంబర్ 11న అమరవీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖుం మొహియుద్దీన్ పిలుపుతో మహోద్యమం ప్రారంభం అయ్యిందని, వారి నాయకత్వంలో సాగిన సాయుధ పోరాటం వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం



చేసిందన్నారు. నాటి సాయుధ పోరాటం దేశవ్యాప్త పోరాటాలకు, ప్రజా ఉద్యమాలకు నాందిపలికిందని, ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిందన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ గత పాలకుల మాదిరిగానే నియంతృత్వ పాలన ప్రజలు చవిచూస్తున్నారని, దొరల పెత్తనం అంతం కోసం నాడు జరిగిన వీరోచిత పోరాటం, అమరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజావ్యతిరేక పాలకులపై తిరగబడాల్సిన భాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకోవడం, ఉత్సవాలకు సిద్ధం కావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వారం రోజులపాటు జిల్లా, రాష్ట్ర వ్యాపితంగా పెద్ద ఎత్తున వారోత్సవాలు నిర్వహించామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు సిద్ధినేని కర్ణ కుమార్ పోటు కళావతి తాటి వెంకటేశ్వరరావు మేకల శ్రీనివాసరావు %ాూ×ాళీ% జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏసు మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల. పగిలిపల్లి వీరభద్రం %ాూ×ాళీ% జిల్లా నాయకులు రాకేష్ రోహిత్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జవహర్ లాల్ నెహ్రూ సూచన మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో తెలంగాణను భారత దేశంలో విలీనం చేసేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి సి సి సభ్యులు మహ్మద్ జావేద్, పీసీసీ సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న,దేవత్ దివ్యా నాయక్,కొత్తపల్లి పుష్ప,మహమూద్,సంపటం నరసింహారావు,నల్లమోతు రవి,తదితర నాయకులు పాల్గొన్నారు.